సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
www.aksharamtelugudaily.com
అనుబంధ సంచిక
ఆదివారం 05, మే 2024 పేజీలు: 4

టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారిన

# కెసిఆర్ ప్రసంగం

కె.సి.ఆర్. వ్యాఖ్యల వెనుక ఆంతర్యం ఏంటి..!

సింగరేణి ప్రయివేటీకరణ సాధ్యమా..?

విదేశీ బొగ్గు దిగుమతి జరిగితే నష్టాలే ఎక్కువ

విద్యుత్ చార్జీలు ఆకాశాన్నంటుతాయి.

రాష్ట్రానికి సింగరేణి గుండె కాయ.

సింగరేణి కార్మికులకు అండగా నిలవాలి.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మే 4, అక్షరం న్యూస్.:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. గోదావరిఖనిలో చేసిన ప్రసంగం ఇప్పుడు సర్వత్ర చర్చాంశానియమైంది.. కే.సీ.ఆర్. సింగరేణి సంస్థ ప్రమాదంలో ఉన్నట్టుగా, సింగరేణి కార్మికుల భవిష్యత్తు పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిపోయాయి. ఈ వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఆంతర్యం ఏంటి! సింగరేణి కార్మికులకు ఏం సందేశం ఇస్తున్నారు. అనే ప్రశ్న మొదలైంది. నిజంగా ఒకవేళ సింగరేణి ను కేంద్రం ప్రైవేటీకరణ వైపు మళ్ళించే దిశలో ఉంటే ఆ తర్వాత జరిగేది ఏమిటి? విదేశీ అస్ట్రేలియా బొగ్గు దిగుమతి జరిగితే రాష్ట్ర ప్రజలందరి పై ఎలాంట ప్రభావం ఉంటుంది. ఇప్పుడు కార్మికుల్లో, ప్రజల్లో ఇదే హాట్ టాపిక్.

### బొగ్గు సామర్థ్యం..

థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన బొగ్గును కోల్ ఇండియా దేశంలోని ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ బొగ్గు గనులు రైల్వేశాఖ రేక్స్ ద్వారా సరఫరా చేస్తుంటాయి. ఈ బొగ్గులో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఎన్టీపీసీ తదితర సంస్థలు 63.360 గిగావాట్లు, రాష్ట్రాల జెన్కోలు 66.38 గిగావాట్లు, ప్రైవేట్ ఉత్పత్తిదారులు 72.67 గిగావాట్లు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉన్నాయి.

### మన రాష్ట్రం విషయానికి వస్తే..

తెలంగాణ జెన్కో, సింగరేణి ఆధ్వర్యంలోని థర్మల్ కేంద్రాల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5200 మెగావాట్లు. ప్రతీరోజూ సుమారు 9 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. కేంద్ర ఒత్తిడికి తలొగ్గి 10 శాతం విదేశీ బొగ్గు కొనాల్సి వస్తే మన సంస్థల మీద ఏడాదికి సుమారు రూ.9 వేల కోట్ల అదనపు భారం పడుతుందని, అందుకు విదేశీ బొగ్గు కొనే ప్రసక్తే లేదని అప్పటి జెన్కో సీ.ఎం.డీ. ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు.

### విదేశీ బొగ్గు ప్రభావం..


ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజీ (ఐఈఎక్స్) ద్వారా విద్యుత్ క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. 2021 జూన్‌లో కంటే గత ఏడాది 2022 జూన్‌లో యూనిట్ రేట్లు రెట్టింపుకు పైగా ఉండేవి . ఈ పరిస్థితుల్లోనే ఎక్చేంజీ నుంచి ప్రభుత్వ రంగ సంస్థలు కొనలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.గతం లో ఉత్పత్తి జరిగిన 6003 మిలియన్ యూనిట్లను సుమారు రూ.3,956 కోట్లుగా అమ్మకాలు జరిగాయి. ఇవే యూనిట్లను సగటు యూనిట్ రేటుతో పోల్చి చూసినప్పుడు రూ.2,119 కోట్లు అధికం. విదేశీ బొగ్గు ప్రభావం ఏ మేరకు ఉండనున్నదో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

### బొగ్గు అవసరాలు,.

మన దేశానికి ఏటా దాదాపు 1,100 మిలియన్ టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. కోల్ ఇండియా 760 మిలియన్ టన్నులు, సింగరేణి 60 మిలియన్ టన్నులు, ఇతర ప్రైవేటు సంస్థలు చేస్తున్న ఉత్పత్తి కలిపినా కూడా 850 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. సుమారు 250 మిలియన్ టన్నుల కొరత ఉండటంతో విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. అందుకుగాను ఏటా రూ.2 లక్షల కోట్లను విదేశీ సంస్థలకు చెల్లిస్తున్నాం. మన దేశంలో సహజ వనరులు ఉండి కూడా విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవడం దేశానికి ఆర్థికంగా నష్టం కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం హయాంలో 216 బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు కేటాయించారు. అయితే పారదర్శకత పాటించకుండా, దొడ్డిదారిన ప్రైవేటు సంస్థలకు అప్పనంగా బొగ్గు బ్లాకుల అప్పజెప్పారని, ఇందులో లక్షల కోట్ల స్కాం జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ కోల్ స్కామ్ కు సంబంధించి సుప్రీంకోర్టు విచారణ తర్వాత 'ద మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్', రెగ్యులేషన్(ఎంఎండీఆర్) అమెండ్మెంట్ యాక్ట్, 2015 బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఈ చట్ట సవరణ ద్వారా బొగ్గు గనులను ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు 1. క్యాప్టివ్ మైన్స్, 2. రిజర్వేషన్, 3. వేలం అనే మూడు పారదర్శక విధాలుగా పొందవచ్చు. అంటే సింగరేణి కూడా వేలం ద్వారానే బొగ్గు బ్లాకులు పొందాలి. ఈ రకంగా సింగరేణిను కేంద్రం ప్రైవేటు పరం చేస్తుందని, ఇది కార్మిక వర్గానికి తీరని అన్యాయమని మాజీ ముఖ్య మంత్రి కే.సీ.ఆర్. ప్రధాని మోడీ కి అనేకసార్లు విన్న వించుకున్నట్లు కె.సి.ఆర్ ఎన్నో సార్లు ఎన్నో వేదికల పైన చెబుతూ వచ్చారు. సింగరేణి కార్మికుల కోసం వారి కష్టార్జితంతో వచ్చిన డబ్బుల పై కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని కె.సి.ఆర్ నిలదీస్తే సింగరేణి విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాజకీయంగా జోక్యం చేసుకుని, కార్మికుల పక్షాన పోరాడినట్లు గా ప్రకటించుకున్నారు, కార్మికులు బొగ్గు గనుల కేటాయింపు కోసం సమ్మె చేస్తే. వారికి అండగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన గళం వినిపిచింది, కేంద్ర ప్రబుత్వ నిభందనల మేరకు విదేశీ బొగ్గు ను కొనుగోలు చేయడం తో విద్యుత్ చార్జీలు పెరిగే అవకాశం ఉందని, తాము విదేశీ బొగ్గును కొనలేమని అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

### పక్క రాష్ట్రం లో హాహా కారాలు,.

పక్క రాష్ట్రం లో కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి విదేశీ బొగ్గు కొనడం ద్వారా, నేడు పరిస్తుతులు విషమించి పోయి విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగి ప్రజలకు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని, స్వయంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రధాన మంత్రి కు లేఖ రాయడం గమనించదగ్గ విషయం.

### సింగరేణి కార్మికులకు కె.సి.ఆర్ అండ.

తెలంగాణ వనరుల్లో సింగరేణి గుండె పాత్ర పోషిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడ సింగరేణి సంస్థ తో పాటు కార్మికులకు అన్యాయం జరగకుండా తెరసా ఉంటుందని అప్పుడే కె.సి.ఆర్ గతంలో హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండియా బొగ్గు ఉత్పత్తులను ఉద్దేశపూర్వకంగా నియంత్రించి, విదేశీ బొగ్గు కొనుగోలును తప్పనిసరి చేయడంతో ఇండియన్ ఎనర్జీ ఎక్చేంజీలో విద్యుత్ యూనిట్ రేట్లు ఆకాశాన్నంటాయి. దీంతో ప్రభుత్వ రంగ డిస్కంలు కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. మొత్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు, విదేశీ బొగ్గు కారణంగా పెరిగే విద్యుత్ చార్జీలకు కేంద్రప్రభుత్వమే కారణం. చవకైన మన బొగ్గును కాదని, విదేశీ బొగ్గును కొనాలని అనటం ఎవరి ప్రయోజనాల కోసమో మోడి ప్రజలకు వివరించాలని అప్పుడు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు అండతో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే, సిమెంటు, బొగ్గు, విద్యుత్తు, రవాణా, గ్యాస్, రిటైల్, మీడియా ఇలా ముప్పైకి పైగా కీలక రంగాల్లో అదానీ గ్రూప్ పాతుకుపోయింది. కోల్ మైనింగ్‌లో అదానీ గ్రూప్‌నకు లబ్ధి చేకూర్చేందుకు ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఇక సింగరేణి భవిషత్తు మునుముందు ఎలా ఉండబోతుందో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తీసుకోబోవు నిర్ణయాలను సమర్థవంతంగా ఎలా నియంత్రిస్తుందో వేచి చూడాలి.



# ఆపరేషన్ కాగర్‌ను నిలిపివేయాలి..

**- తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 04(అక్షరం న్యూస్):** మావోయిస్టుల భూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే ఆపియాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఛత్తీస్ ఘడ్ లోని కాంకేర్ నారాయణపూర్ సరిహద్దులో జరిగిన మావోయిస్టుల ఎన్ కౌంటర్ లో మృతి చెందిన వంగరకు చెందిన రవి మృతదేహం వద్ద నివాళు లర్పించారు. దీన్ని మావోయిస్టు ఎన్కౌంటర్ కోఆర్డినేటర్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ ఆర్గనైజేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఏప్రిల్ 16న ఛత్తీస్ ఘడ్ లోని కంకేర్ నారాయణపూర్ సరిహద్దు దగ్గర భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులను చంపేశాయి. ప్రభుత్వ సంస్థలు ఈ మావోయిస్టుల హత్యను ఎన్కౌంటర్గా పేర్కొన్నప్పటికీ భద్రతా దళాలకు ఎలాంటి నష్టం లేదా తీవ్రమైన గాయాలు లేకపోవడం, మరోవైపు 29 మంది మృతి చెందడం చూస్తే ఇది ఏకపక్ష దాడి అని ఎవరికైనా అనుమానం కలుగుతుందన్నారు. 2017 తరువాత జరిగిన అతిపెద్ద నక్సల్ వ్యతిరేక చర్య గురించి ప్రధాన స్రవంతి మీడియాలో వచ్చిన నివేదికలు ఈ హత్యలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ ఇది ఎన్ కౌంటర్ కాదని నిస్సందేహంగా నిరూపించాయన్నారు. మృతుల్లో 15 మందికి పైగా మహిళలు ఉన్నారని మీడియా పేర్కొంది. వీరిలో చాలా మంది గ్రామాల్లో నివసిస్తున్న మావోయిస్టుల కేడర్ అని మావోయిస్టులకు ఇన్ఫార్మర్లుగా పనిచేస్తుండవచ్చని పోలీసులు అంటున్నారు. అయితే నిరుపేద ఆదివాసీ మహిళలు భద్రతా బలగాల ఆకృత్యాలకు పదే పదే గురికావడాన్ని గతంలో చూశామన్నారు. మండలంలోని వంగర గ్రామంలో తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ ఏప్రిల్ 2న 8 గంటల పాటు జరిగిన ఎన్ కౌంటర్లో 13 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ఒకరు కమ్లీ కుంజమ్, కమీకి చెవుడు ఉందని, సరిగ్గా మాట్లాడలేదని ఆమె తల్లి సోమ్లీ చెపుతున్నారు. ఆమె మాటల్లో నా కుమార్తె వినలేదు. ఆమె చెవిటిది,ఆమె సరిగ్గా మాట్లాడలేదు కూడా.. మావోయిస్టులకు ఎలా సాయం చేస్తుందన్నారు.. మావోయిస్టు, ప్రభుత్వ భద్రతా బలగాల మధ్య దీర్ఘకాలంగా జరుగుతున్న ఘర్షణ బస్తర్ లోని ఆదివాసీలను, మహిళలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఆదివాసీ మహిళలపై భద్రతా బలగాలు లైంగిక, శారీరక హింసకు పాల్పడ్డాయని అనేక సార్లు ఆరోపణలు వచ్చాయి. రాజ్య పోలీసు సిబ్బందిపై 16 మంది మహిళలపై అత్యాచారం, లైంగిక, శారీరక వేధింపులకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలు ప్రాథమికంగా నిజమని 2017లో జాతీయ మానవ హక్కుల కమిషన్ గుర్తించిందన్నారు. బీజాపూర్ జిల్లాలోని తన ఇంట్లోనే భద్రతా బలగాలు తనపై అత్యాచారం చేశాయని 2018లో 23 ఏళ్ల ఆదివాసీ మహిళ చెప్పిందన్నారు. ఈ ఏడాది 6 నెలల పసికందు తుపాకీ గుండు తగిలి చనిపోయింది. మావోయిస్టులు ఆ శిశువుని హత్య చేశారని పోలీసులు అంటుంటే చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తున్న వారిపై పోలీసులు దాడులు చేశారన్నారు. గత ప్రభుత్వాలు అన్నీ మావోయిస్టులను శాంతి భద్రతల సమస్యగా చూస్తూ గతంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ వంటి విభిన్న ప్రయత్నాల ద్వారా మావోయిస్టులను నిర్మూలించడానికి ప్రయత్నించాయన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ సమాధాన్ ప్రహార్లు ప్రారంభించింది. ప్రస్తుత ఆపరేషన్ కాగర్ ఆపరేషన్ సమాధాన్ ప్రహార్కు పొడిగింపుగానే చూడాలి. 2023 డిసెంబరులో ఛత్తీస్ఘడ్లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి భద్రతా దళాల చర్యలు తీవ్రతరమయ్యాయి. 2024లో పోలీసు నివేదికల ప్రకారం 79 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ సంఖ్య 2023లో కంటే మూడు రెట్లు ఎక్కువ అన్నారు. సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సాయుధ బలగాలను ఉపయోగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. సాయుధ బలగాలను వెంటనే బ్యారక్లకు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మావోయిస్టులను నియంత్రించే పేరుతో ఆదివాసీల ఎన్ కౌంటర్ హత్యలు, ఆదివాసీ మహిళల వేధింపులను ఆపివేయాలన్నారు. బలగాల కార్యనిర్వహణ పద్ధతిపై దృష్టి సారించేందుకు కాలపరిమితితో కూడిన ఉన్నత స్థాయి న్యాయ కమీషను ఏర్పాటుచేయాలన్నారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**మద్నూర్ /మే 04(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జుక్కల్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రభంజనం జోరందుకుంది . జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున సురేష్ షెట్కార్ నిలబడటం తో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం మమ్మరం చేశారు. మద్నూర్ మండలంలోని మెనూర్ ఆయా గ్రామాలలో మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. మెనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారాం (మారేపల్లి ), జుబ్రే సురేష్, జంషెడ్ వార్ అశోక్ పటేల్, రైస్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచారం, ఓటర్లకు అవగాహన, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 6 గ్యారంటీలా పథకాలు, గతంలో ఎంపీ గా ఉన్న సురేష్ షెట్కార్ చేసినటువంటి అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములో ఉన్న యెడల జహీరాబాద్ ఎంపీ గా సురేష్ షెట్కార్ కు భారీ మెజారిటీ తో గెల్పించి జహీరాబాద్ సెగ్మెంట్ లోని నియోజక వర్గాలు జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, కామారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజక వర్గాల అభివృద్ధి కొరకు మళ్ళీ సురేష్ షెట్కార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో పార్లమెంట్ లో సమస్యలు లేవనేత్తి కేంద్ర ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకోవెల్లి నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు బలహీన వర్గాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం పాటు పడే పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మద్నూర్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నపుడే అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పించి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని వారికి భూ పట్టాలు పేదలకు అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టితోనే సాధ్యం కావడం జరిగిందని తెలిపారు. బీజేపీ మరియు బి. ఆర్. ఎస్. పార్టీలు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రం లో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న పేద వాళ్లకు డబుల్ బెడ్‌రూమ్, భూములు ఇవ్వకుండా అమాయక ప్రజలకు మోసం చేసిన విషయాలను ఆయా గ్రామాలలో ఓటర్లకు అవగానా కల్పించడం జరిగింది. మద్నూర్ మండలం లోని మెనూర్, షేకపూర్, సుల్తాన్ పెట్, లచ్చన్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండు ఎండాలను లెక్క చేయకుండా నెత్తికి కాంగ్రెస్ పార్టీ టోపీలు, తువాలు కట్టుకొని సురేష్ షెట్కార్ భారీ మెజారిటీ కొరకు ఆయా గ్రామాలలో వాడ వాడ కు చెరువులలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికుల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గత పాలకుల యొక్క



నిర్లక్ష్యాలు, రెండు సార్లు ఎంపీ గా ఉన్న బిబి పాటిల్ యొక్క వైఫల్యాలు తెలియ జేషి మే 13 న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ యొక్క చిహ్నం హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి విజయం లో భాగస్వామ్యం కావాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామాలలో ఉన్నటువంటి క్రియశిలా నాయకులు, గ్రామ ప్రజల యొక్క సహకారం తో ప్రచారం మమ్మరం చేశారు. గ్రామాలలో ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా స్పందన రావడం తో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయం మూడు పువ్వులు ఆరు కాయలుగా స్పష్టంగా ఏర్పడుతుంది. ఆయా గ్రామాలలో ప్రచారా కార్యక్రమలలో మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు (డి. యస్.), మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్,మెనూర్ గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, సీనియర్ నాయకులు రామ్ పటేల్, జావీద్ పటేల్, రచ్చ కుషాల్, రమేష్ వాట్నాల్వార్, తైదల్వార్ రాజు, గోపాల్, గంగారాం (మారేపల్లి ),జుబ్రే సురేష్, రైస్ ఖాన్, అజీమ్ (లాల), అబ్బు, మేరాజ్, పప్పు, అశోక్ పటేల్ జంషెడ్ వార్, భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కోకర్డినర్‌గా సాయి పటేల్ నియామకం



**మద్నూర్ /మే 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా మద్నూర్ గ్రామానికి చెందిన సాయి పటేల్ నియామకం కావడం జరిగింది. సాయి పటేల్ నియామకం కావడం పట్ల జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. పలువురు సాయి పటేల్ నియామకం పట్ల చరవాణి (ఫోన్ ) ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గం నుండి ఎన్నికల దృష్ట్యా అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గులుపు కోసం ఒక సైనికులుగా అండదండలు మోస్తూ విజయం లో భాగస్వామ్యం కావడం జరుగుతుందని సాయి పటేల్ కు పూర్తి స్థాయి యువ నాయకుల మద్దతు ఉండటం జరుగుతుందని తెలిపారు. సాయి పటేల్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## మండలంలో డిపిఓ ఆకస్మిక తనిఖీ



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 04(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు, నరహరితండాల్లో జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మీ రమాకాంత్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేసారు. నరహరి తండాలో ఇంటింటికి తిరిగి తండావానులతో నీటి సమస్యలపై ఆరాతీసారు. గత పదిరోజుల క్రితం నీటి కొరత ఉందని గుర్తించి బోరు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఏలాంటి నీటి సమస్య లేదని తెలిపారు. తండాకు వెళ్లే దారి చుట్టు ఉన్న చెట్లపొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ములుకనూరులో డంపింగ్ యార్డును పరిశీలించి సెగ్రిగేషన్ షెడ్లను వాడకంలోకి తీసుకురావాలని, తడి,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మేజర్ గ్రామపంచాయితీ కావడంతో డ్రైనేజి సమస్యలు తలెకుండా తగిన చర్యలు, రోడ్ల పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయితీ అధికారి తో పాటు పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ఉన్నారు.

## పూనాటి సత్యమయ్య ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..

ఖమ్మం/ తల్లాడ మే 4 (అక్షరంన్యూస్)తల్లాడ మండలంలోని అన్నారుగూడెం



గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనాటి సత్యమయ్యను అన్నారుగూడెం గ్రామ నాయకులు శుక్రవారం పరామర్శించారు. సత్యమయ్య కాలుకు గాయం కావడంతో హాస్పటల్ నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్గినేని గోపయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, చీకటి వెంకటయ్య, నున్నా సాందీపులు, మారెళ్ల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ఆర్డిఓ గంగయ్యపెద్దపల్లి టౌన్ మే 04 అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ యొక్క ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపెల్లి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ గంగయ్య అన్నారు శనివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి సుభాష్ చౌరస్తా అమర్ నగర్ మజీద్ చౌరస్తా మీదుగా జెండా వరకు కొనసాగింది ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఆయుధం ఓటు హక్కు అని తమ యొక్క ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు ఈ పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు చేయాలని ప్రజలకి అవగాహన కల్పించే విధంగా ర్యాలీ చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తాసిల్దార్ రాజ్ కుమార్ ఎస్సై మల్లేష్ మున్సిపల్ ఏఈ సతీష్ మెప్మా ఆర్పీలు ఓబీలు మరియు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం..

**- ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని ఆదరించండి..**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం/వైరా మే 4 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కొనిజర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. జన్ ధన్ అకౌంట్ లు ఓపెన్ చేసి నల్లధనం వెనక్కి తీసుకొచ్చి అకౌంట్లల్లో వేస్తానన్న డబ్బులు వేయలేదని అన్నారు. ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కు ఇటీవలజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు.

## బ్లాస్టింగ్ మార్గదర్శకాలపై సమన్వయ సమావేశం

**- సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్**



**శేరిలింగంపల్లి మే4 అక్షరం క్రైమ్ ప్రతినిధి:** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీడీ జోయల్ డేవిస్, ఐపీఎస్., జోనల్ డీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లోజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్, క్రెడాయ్ ప్రతినిధులు, బ్లాస్టింగ్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్లాస్టింగ్ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరూ బ్లాస్టింగ్ చేయవద్దన్నారు. అన్ని నిబంధనలు పాటించాలన్నారు. వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు, ఐపిఎస్., రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఐపిఎస్., ఎడీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లాజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్, క్రెడాయ్ ప్రతినిధులు, ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లూరి దర్గయ్యకి నివాళులర్పించిన తల్లాడ జర్నలిస్టులు..





**ఖమ్మం/ తల్లాడ మే 4 (అక్షరంన్యూస్):** టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సత్తుపల్లి డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు, పలు పత్రికల్లో విలేకరిగా విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతిచెందిన తాళ్లూరి దర్గయ్యకు శనివారం తల్లాడ జర్నలిస్టులు నివాళులు అర్పించారు. శనివారం అన్నారుగూడెం గ్రామంలో సీనియర్ పాత్రికేయులు ఎండి బహుదూర్, టీకే ప్రసన్నన్ ఆయన మృతికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. దర్గయ్య కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. నివాళులర్పించిన వారిలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, వేము విజయ్, కొత్తపల్లి విజయ్, తదితరులు ఉన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి**

పెద్దపల్లి ప్రతినిధి, మే –04 అక్షరం న్యూస్బీధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి



కొనుగోలు చేయాలని, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్ లు, సిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..



**ఖమ్మం/ వైరా మే 4 ( అక్షరంన్యూస్):** ఖమ్మం ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైరా మండల కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్, సిపిఎం సిపిఐ, ముఖ్య నాయకుల సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్, వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ నందు ఈనెల ఆరో తారీకు నుంచి డోర్ టు డోర్ క్యాంపై నిర్వహించాలని, నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామరెడ్డి గెలుపులో కాంగ్రెస్ పార్టీ మరియు సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలుకీలకపాత్ర పోషించాలని వక్తలు ప్రసంగించారు. అనంతరం వైరా మున్సిపాలిటీ నందు స్థానిక కూరగాయల మార్కెట్ నందు రఘురామ రెడ్డి విజయన్ని ఆకాంక్షిస్తూ ఈనెల 13వ తారీకు జరిగే లోకసభ ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి రఘురామ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని నాయకులు ప్రచారం నిర్వహించారు.సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులుబొంతు రాంబాబు,వైరా మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు, వైరా పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, దాసరి డానియల్, కట్ల సంతోష్, కట్ల.నాగరాజు, దొడ్డ పుల్లయ్య,ధర్నా.రాజశేఖర్, మచ్చ బుజ్జి, బీడీకే రత్నం, పమ్మి. అశోక్, బోళ్ళ గంగారావు, మల్లు రామకృష్ణ, పొట్టపల్లి శ్రీను,శ్రీరామ తిరుపతిరావు, పనితి శ్రీను, గొల్లపూడి కృష్ణారావు, పొట్టపల్లి. నాగేశ్వరరావు పల్లపు కొండలు, పాలేటి నరసింహ రావు గుగులోతు రాము,సిపిఎం నాయకులు సుంకర సుధాకర్, బొంతు సమత, మచ్చ మ ణి, తోట నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు మైక్ షరీఫ్, టెంట్ హౌస్ రామకృష్ణ. మల్లెంపాటి.రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యని భారీ మెజారిటీ గెలిపించాలి

**-స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**



**జఫర్ గడ్, మే04, అక్షరంన్యూస్ :** స్టేషన్ ఘనపూర్,పాలకుర్తి నియోజకవర్గలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సేవాలాల్ మహరాజ్ కమిటీ సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. నేను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వమన్నారు.3 నెలలు కాకముందే ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే˘క్కిందన్నారు.ఆరు గ్యారెంటీ˘థకాల్లో కూడా మహిళలకే పెద్ద పీట వేయడం ˘న్నారు.ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు 500కే గ్యాస్ కలెక్షన్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందించామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం మాజీ ఎంపీపీ ప్రచారం

**- గోపగాని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 4 అక్షరం న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. మండలంలోని వెన్నంపల్లి, మంగపేట, జాఫర్ ఖాన్ పేట గ్రామంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సూచన మేరకు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని కాసేపు ముచ్చటించి ఓటర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు అమలు చేసిందని బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య మండల యువజన సంఘం అధ్యక్షులు సోన్నాయి శివరామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు సబ్బని రాజమల్లు, సునీల్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మూడోవ సారి బిజెపి వస్తే అధోగతే...






**- మెడికల్ క్యాంపు సభలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్**
**- ఇండియా కూటమి అభ్యర్థి గెలిస్తేనే దేశంలో సౌభాగ్యం వుంటుంది...నున్నా నాగేశ్వరరావు**
**- పిల్లలమర్రి ముక్తేశ్వరావు వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ చేసిన... డాక్టర్ సుబ్బారావు**

**ఖమ్మం/తల్లాడ మే 4 (అక్షరంన్యూస్):** సిపిఎం పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్ సహాయం రఘురామ్ ను గెలిపించాలని కోరుతూ శనివారం మెడికల్ క్యాంపులో సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మూడోవ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు అని, దేశంలో సంక్షోభం వస్తుందని రఘురామ్, నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి దేశంలో సంక్షోభం వచ్చే అవకాశం వుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి పార్టీను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అండగా మోడీ వున్నారు. అని తెలిపారు. మత ఉన్మాదాన్నీ పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడించి, రాజ్యాంగాన్ని లౌకిక విధానాలను పరిరక్షించే ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు తన తండ్రి పిల్లలమర్రి ముక్తేశ్వరావు వర్ధంతి సందర్భంగా 500 మంది పేషెంట్లకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ప్రముఖ డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ మెడిసిన్ మందులు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, ప్రముఖ డాక్టర్ లు యలమంచిలి రవీంద్రనాథ్, సి భారవి, రావిళ్ళ రంజిత్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, వాసిరెడ్డి వీరభద్రం, పి వాసు , అఫ్జల్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, భద్రం , వెంకన్న బాబు, వెంకట్రావు, స్వామి , గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డదెబ్బకు వ్యక్తి మృతి



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/మార్చి 10 (అక్షరం న్యూస్):** గంగారం మండలం మామిడి గూడెం గ్రామంలో నేతకానీ కాలనీ చెందిన జనగం హన్మయ్య వయస్సు 80వడ్డ దెబ్బ కు శుక్రవారం ఉదయం 7 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రవణ్ కుమార్



**్రపేట,మే04(అక్షరం న్యూస్):** యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన శానాగొండ శ్రవణ్ కుమార్ నియామకం అయ్యారు.దీనికి సంబందించిన నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శ్రవణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షులు పడాల రాహుల్ మరియు మండల కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ లో గ్రూపులు లేవు అందరిదీ ఒక్కటే కాంగ్రెస్ గ్రూప్..



**ఖమ్మం/ తల్లాడ మే 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంలో ఉన్న విబేధాలు తొలగించి కార్యకర్తలు నాయకులు అందరు కలసి కట్టుగా పనిచేయాలని, గ్రూపు రాజకీయాలకు ఎటువంటి తోవ ఇవ్వకూడదని, కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు లేవు అందరిదీ ఒక్కటే గ్రూప్ అది కాంగ్రెస్ గ్రూప్ అని తెలియజేసారు. పార్లమెంట్ అభ్యర్థి ని భారీ విజయం తో గెలిపించాలి మీ గ్రామంలో అధిక మెజార్టీ వచ్చే విధంగా కష్ట పడాలి అని రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ గారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరించి హస్తం గుర్తు పై ఓటు వెయ్యాలి అని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి, కష్ట పడ్డవారికి ఫలితం ఉంటుంది అని తెలియజేసారు.